క్లుప్తంగా

ఉచిత ఇసుక పాలసీ రాష్ట్ర ప్రగతికి బాట

ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి: ఉచిత ఇసుక పాలసీ అమలు చేస్తూ జీవో నెంబర్ 43 విడుదల చేయడం... బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తుందని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ఉచిత ఇసుక పాలసీ తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం వల్ల సామాన్యులకు భారీ ఊరట లభించిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నెల రోజులలోపే అమలులోకి తెచ్చారన్నారు. నాణ్యమైన ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నదే టీడీపీ విధానమన్నారు. పారదర్శకత, ముందుచూపుతో శాండ్ పాలసీని రూపొందించడం జరిగిందన్నారు. అక్రమ ఇసుక తవ్వకాలను నిరోధిస్తూ రాష్ట్ర ప్రజల ప్రగతే ధ్యేయంగా ఈ పాలసీ రూపొందించారని, దీనిపై నిరంతరం విజిలెన్స్ పర్యవేక్షణ ఉంటుందన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు, ఎన్జీటీ నిబంధనలకు అనుగుణంగా పర్యావరణ పరిరక్షణ దెబ్బతినకుండా ఉచిత ఇసుక అందిస్తామన్నారు. జిల్లాల స్థాయిలో శాండ్ కమిటీలు ఏర్పాటు చేసి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఆర్డీవోలు, మైనింగ్ అధికారులు పర్య వేక్షిస్తారన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ చైర్మన్ యెల్లినేడి రామస్వామి, నాయకులు ఉన్నారు.

చాగంటివారిపాలెంలో జగన్నాథ రథయాత్ర



చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో జగన్నాథ రథయాత్ర ఆదివారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని బలభద్ర సహిత జగన్నాథ స్వామి ఆలయం నుంచి ఇస్కాన్ భక్త బృందం, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రథయాత్ర చేపట్టారు. భక్తులు కోలాటం నిర్వహిస్తూ రథయాత్ర గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగింది. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



సత్తెనపల్లి: చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతి ఒక్కరు రాణించాలని సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ జగదీష్ గుప్తా అన్నారు. పట్టణంలోని కేంద్రీయ విద్యాలయంలో హైదరాబాద్ రీజనల్ లెవల్ అండర్–14, 17 బాలుర వాలీబాల్ క్రీడా పోటీలను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. ఓటమిపాలైన క్రీడాకారులు మెలకువలు నేర్చుకొని భవిష్యత్తులో గెలుపొందేందుకు కృషి చేయాలన్నారు. ఈ టోర్నమెంట్‌కు హైదరాబాద్ రీజియన్ పరిధిలోని నాలుగు క్లస్టర్ల నుంచి అండర్–14 విభాగంలో 8 టీములు, అండర్–17 విభాగంలో 8 టీములు హాజరయ్యాయి. సోమవారం లీగ్ పోటీలను నిర్వహించినట్లు పోటీల ఆర్గనైజింగ్ కార్యదర్శి, సత్తెనపల్లి కేంద్రీయ విద్యాలయ పీడీ బి.కిరణ్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు, పాల్గొన్నారు.

ఎరువుల దుకాణంలో తనిఖీలు



సత్తెనపల్లి: ఎరువులు పురుగు మందుల డీలర్లు స్టాక్ బోర్డు అప్‌డేట్ చేయాలని సత్తెనపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.శ్రీధర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో సోమవారం తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని శివశంకర ఫెర్టిలైజర్స్ పురుగు మందుల దుకాణంలో ప్రిన్సిపల్ సర్టిఫికెట్ లేనటువంటి 30.5 లీటర్ల పరిమాణం గల రూ.72,200 పురుగుమందులను, ఫారం 'ఓ' లేని 78.06 మెట్రిక్ టన్నులు పరిమాణం కలిగిన రూ.12.78 లక్షలు విలువ కలిగిన ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేశారు. ప్రతి ఒక్క డీలరు తప్పనిసరిగా ప్రతిరోజు స్టాక్ బోర్డు అప్‌డేట్ చేయాలని, ప్రిన్సిపల్ సర్టిఫికెట్, ఫారం 'ఓ' తో కూడిన అధీకృత డీలర్ల వద్ద నుండే సరుకు తీసుకోవాలని శ్రీధర్ రెడ్డి సూచించారు.

పేదల గుండె చప్పుడు వైఎస్సార్

• వాడవాడలా ఘనంగా మహానేత జయంతి వేడుకలు • మహానేత విగ్రహాలకు, చిత్రపటాలకు వివిధ వర్గాల నివాళి • కేకులు కట్ చేసిన ప్రజాప్రతినిధులు, అన్న సంతర్పణలు



సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో...



సత్తెనపల్లిలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో...



రెంటపాళ్ళలో...

సత్తెనపల్లి: పేదల గుండె చప్పుడు, రైతు పక్షపాతి, అభివృద్ధి కాముకుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ అన్నారు. సకల జన బాంధవుడు, మానవత్వం మూర్తీభవించిన జన హృదయ నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సోమవారం జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా మహానేత విగ్రహ ప్రతిమకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిమ్మకాయలు మాట్లాడుతూ గడచిన ఐదేళ్లలో రాష్ట్రంలో సుభిక్షంగా, ప్రశాంతమైన వాతావరణంలో పాలన అందించామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజులకే రాష్ట్రంలో పేద వర్గాలపై దాడులు, దాష్టీకాలు పెరిగాయన్నారు. మహానేత ఆశయ సాధనే లక్ష్యంగా జగన్‌మోహన్ రెడ్డి అన్ని వర్గాలకు అండగా నిలిచారన్నారు. అనంతరం పార్క్ ఏరియాలో, గ్రంథాలయం వద్ద, తాలూకా సెంటర్‌లో, రైల్వేగేట్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు నాయకులు ఐక్యంగా ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పులిహోర పంపిణీ చేపట్టారు. కార్యక్రమాలల్లో పల్నాడు జిల్లా మహిళా అధ్యక్షురాలు డాక్టర్ గీతాహాసంతి, నాయకులు ఉపేష్ చంద్ర, పక్కాల సూరిబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావులు మాట్లాడారు. మున్సిపల్ వైస్ చైర్మన్‌లు షేక్ నాగూర్ మీరాన్, రమావత్ కోటేశ్వరావు నాయక్, చిట్టా విజయ భాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు, నక్కా శ్రీనివాసరావు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చిలుకా జైపాల్, కోడిరెక్క దేవదాస్, కాటుమాలడేవిడ్, జూపల్లి పాల్, తుమ్మల వెంకటేశ్వర్లు, సంకటి శ్యాంసన్, రోళ్ళ మాధవి, రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ఇందూరి నరసింహారెడ్డి, షేక్ జలీల్ ఉన్నారు.

ప్రజల గుండెల్లో నిలిచిన వైఎస్సార్..

సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా మనిషి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని సత్తెనపల్లి మాజీ శాసన సభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి అన్నారు. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి 75వ జయంతి సందర్భంగా పట్టణంలోని గ్రంథాలయం వద్ద రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రమావత్ కోటేశ్వరరావు నాయక్, భవనం వీరారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు షేక్ జలీల్, షేక్ జానీ, వాకుమళ్ళ చెంచిరెడ్డి, గొల్లపల్లి రాము, తదితరులు ఉన్నారు.

సత్తెనపల్లి మండలంలో...

పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి సంక్షేమ సారధిగా పేరు పొందిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చిరస్మరణీయుడని పలువురు వక్తలు కొనియాడారు. సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని సత్తెనపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించారు. రాజశేఖరరెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో పాకాలపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు కొర్లకుంట వెంకటేశ్వర్లు, రెంటపాళ్ల సర్పంచ్ ఏకుల మనీషా మత్తయ్య, ఎంపీటీసీ నక్కా పద్మ జాన్ సైదులు, నాయకులు పల్లె గాబ్రియేలు, చల్లా శ్రీనివాసరావు, కొమెర శివశంకర్ పాల్గొన్నారు. గుడిపూడిలో వైఎస్సార్ సీపీ నాయకుడు చిట్టా విజయభాస్కర్ రెడ్డి కేక్ కట్ చేసి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సర్పంచ్ తొరటి తిరుపతయ్య, బోంతు సాంబిరెడ్డి, మర్రి పూర్ణయ్య, మాజీ సర్పంచ్‌లు గుంటూరు నతానియేలు, గుడిపూడి నాగేశ్వరరావు, నాయకులు బొమ్మారెడ్డి రామిరెడ్డి, గుంటూరు శివరామకృష్ణారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఇడుపులపాయలో...

సీనియర్ న్యాయవాది, వైఎస్సార్ సీపీ నాయకుడు పెండెం బాబూరావు దంపతులు వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలో సోమవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు జడ ప్రసాద్ తదితరులున్నారు.

క్రోసూరులో...

క్రోసూరు: దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు క్రోసూరు మండలంలో అన్ని గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధ్యక్షుడు పెరుమాళ్లపల్లి కోటయ్య, జెడ్పీటీసీ సభ్యులు షేక్ జమీలాగఫూర్ పాల్గొని ప్రసంగించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, రైతులు వైఎస్సార్‌సీపీ మరింత బలోపేతం కొరకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. మాజీ సొసైటీ అధ్యక్షుడు అనుముల కోటిరెడ్డి, వైస్ ఎంపీపీ విప్పల వెంకట్రామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వెలది అప్పారావు, టౌన్ అధ్యక్షుడు షేక్ ఖాదర్, మాజీ జెడ్పీటీసీ చిల్కా పెద్దబాబు, మాజీ యార్డు డైరెక్టర్ సోము మస్తాన్‌రెడ్డి, టి.అప్పిరెడ్డి, ఎంపీటీసీ వేణుగోపాలరెడ్డి, చిల్కా రవి, అనుముల శ్రీనివాసరెడ్డి, షేక్ బాజి, అంజియాదవ్, చిన్నబాబు, దానయ్య, జీవరత్నం, నాగవరం వడ్ల మూడి దేవదానం, యువ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో...

అచ్చంపేట: వ్యవసాయం దండగ అని చంద్రబాబు అంటే వ్యవసాయాన్ని పండుగ చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీటీసీ సభ్యులు తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ జయంతి పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగా కేక్ కట్ చేసి నిరుపేదలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత దివంగత నేత వైఎస్సార్‌దేనన్నారు. మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య మాట్లాడుతూ మండల సరిహద్దుల్లో పులిచింతల ప్రాజెక్టు నిర్మించి 23 లక్షల హెక్టార్లకు సాగునీరు అందించిన నేతను ప్రజలు ఎన్నటికి మరువలేరన్నారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. ఎంపీపీ గంగసాని బాబు, మాజీ ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, సొసైటీ మాజీ అధ్యక్షుడు తుమ్మా చిన్నపరెడ్డి, నాయకులు నెల్లూరి చంద్రబాబు, సుంకర శ్రీనివాసరెడ్డి , జిల్లా బీసీ సెల్ కన్వీనర్ సాతర్ల శ్రీనివాసరావు, టౌన్ కన్వీనర్, డాక్టర్ సమరం, సర్పంచ్ జాని, మాజీ సర్పంచ్ వీరబాబు పాల్గొన్నారు. మండలంలోని గ్రామాలలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అమరావతిలో...

అమరావతి: మండల కేంద్రమైన అమరావతి రెవెన్యూ కచేరి సెంటర్‌లో దివంగత మహానేత రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాన్ని సోమవారం మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహానేత వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మంగిశెట్టి కోటేశ్వరరావు, క్రోసూరు మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ వెంపా జ్వాలాలక్ష్మీ నరసింహారావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ మెంబర్ షేక్ హఫ్సీ, జిల్లా కార్యదర్శి అలా లక్ష్మీనారాయణ, ఎస్సీ నాయకుడు చిల్కా సాంబయ్య, వైకుంఠపురం ఉప సర్పంచ్ గుబ్బా కృష్ణయ్య, నాయకులు వెంపా వాసు, ఏడుకొండలు, సూరిబాబు, రామిశెట్టి లక్ష్మీనారాయణ, నల్లిబోయిన సాయి, సలావుద్దీన్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొండమోడు జంక్షన్‌లో...

రాజుపాలెం: అన్ని వర్గాల మన్ననలను పొందిన అపర భగీరథుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కొనియాడారు. మండలంలోని కొండమోడు జంక్షన్‌లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కాసు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. మండల కన్వీనర్ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ సునీతశ్రీనివాసరెడ్డి, నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో...

మండలంలోని రాజుపాలెం ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో, గ్రామాలలో వైఎస్సార్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజుపాలెం ఆర్‌ఆర్ సెంటర్‌లో మాజీ జీడీసీఎంసీ డైరెక్టర్ పాలవాయి ఆదినారాయణ, నాయకులు, గణపవరంలో పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనుపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద వైఎస్సార్ విగ్రహానికి సర్పంచ్ వెంకటసుబ్బమ్మశ్రీనివాసరెడ్డి, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉప్పలపాడులో సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి మాజీ ఎంపీపీ వేల్పుల వెంకటేశ్వర్లు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ముప్పాళ్ళలో...

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాల్లోను దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ రామలింగారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు అన్నపురెడ్డి సాయిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ ఇందూరి నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ రామకృష్ణారెడ్డి, నాయకులు లక్ష్మీరెడ్డి, బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరెడ్డి, కుందురువారిపాలెం సర్పంచ్ చయికం వెంకటప్పారెడ్డి పాల్గొన్నారు. మాదల గ్రామంలో ఉప సర్పంచ్ సైదా, వెంకటరెడ్డి, నాయకులు పుల్లారెడ్డి, నాగులు, యూత్ అధ్యక్షుడు సుభాని, ఎంపీటీసీ గోగుల అంజిబాబు, బుజ్జి, శ్రీనివాసరావు, జయరావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, నాగిరెడ్డి, హుస్సేన్, వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు. మండలంలోని దమ్మాలపాడు, గోళ్ళపాడులో దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళ్ళం శివరామిరెడ్డి, అడపా రామిరెడ్డి, అన్నపురెడ్డి కోటిరెడ్డి, తుమ్మపూడి నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి పంచి పెట్టారు. షేక్ సుల్తాన్, గోపు మల్లేశ్వరరావు, పరిమి లాజరు, గోపు నరసింహారావు పాల్గొన్నారు.

కొత్తబోధనంలో...

రాజుపాలెం: మండలంలోని కొత్తబోధనంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు చిట్టా విజయభాస్కరరెడ్డి, మండల కన్వీనర్ వేపూరి శ్రీనివాసరావు, సర్పంచ్ పాశం నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ బండి కోటి నాగిరెడ్డిలు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో వట్టే శివారెడ్డి, ఈమని శ్రీనివాసరెడ్డి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

నకరికల్లులో...



నకరికల్లు: మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని వైస్ ఎంపీపీ మేడం ప్రవీణ్‌కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో మహానేత రాజశేఖరరెడ్డి జయంతిని మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మహానేత విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు మాట్లాడారు. మండలంలోని గ్రామాల్లో జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దూదేకుల హుస్సేన్‌బీ బాషా, శాగం చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గోపు అంజిరెడ్డి, కోటిరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మస్తాన్‌రెడ్డి, జింకల లక్ష్మిరెడ్డి, సంగు శివారెడ్డి, వీరారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కోనంకి ఆదినారాయణ, గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పట్టణంలోని గ్రంథాలయం వద్ద...



ఇడుపులపాయలో...



క్రోసూరులోని నాలుగు రోడ్ల సెంటర్‌లో...



అమరావతిలో...



అచ్చంపేటలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



చాగంటివారిపాలెంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



కొత్తబోధనంలో...

అపర భగీరథుడు డాక్టర్ వైఎస్సార్

పెదకూరపాడు: ప్రజాసేవే పరమావధిగా, పేదల పెన్నిధిగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి ప్రజల గుండెల్లో అపర భగీరథుడిగా పేరొందారని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. దివంగత మహానేత డాక్టర్ రాజశేఖర రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. నంబూరు శంకరరావు మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖరరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారన్నారు. ప్రజలకు సేవ చేయాలనే తపన ఆయనలో ఉండేదని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నేతలు పాల్గొన్నారు.

పెదకూరపాడులో...

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్ షరీఫ్, ఎంపీపీ బెల్లంకొండ మీరయ్య ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. బస్టాండ్ సెంటర్‌లో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

దివంగత మహానేత డాక్టర్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా లగడపాడు గ్రామంలో అన్నదానం నిర్వహించారు. నాయకులు బత్తుల కోటేశ్వరరావు, బత్తుల రాజేంద్ర, ఎంపీటీసీ బుడా, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు పాల్గొన్నారు. మండలంలోని 75 త్యాళ్లూరు, పాటిబండ్ల, బలుసుపాడు, పాడపాడ, చినమక్కెన గ్రామాల్లో డాక్టర్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



పెదకూరపాడులోని బస్టాండ్ సెంటర్‌లో

బెల్లంకొండలో...



మాచాయపాలెంలో...

బెల్లంకొండ: మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో వైఎస్సార్‌సీపీ, నాయకులు, అభిమానులు మహానేత విగ్రహాలకు క్షీరాభిషేకాలు చేసి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రమైన బెల్లంకొండలోని ప్రధాన సెంటర్‌లో మండల పార్టీ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల నాయకులు అన్నపరెడ్డి నర్శిరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ దరియా, పీఏస్కే మౌలాలి, గడిపర్తి చినబాబు, నాగుల్‌మీరా, సర్పంచ్ బద్దూరి శేషిరెడ్డి, ఎంపీటీసీ బద్దూరి పిచిరెడ్డి, పమ్మి నర్శిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, రామనబోయిన లక్ష్మీనారాయణ, శ్రీనివాసరాజు, బద్దూరి రామిరెడ్డి, ఏసోబు, ఎంపీటీసీ మర్రి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ సైదయ్య, మర్రి బ్రహ్మారెడ్డి, రఫీ, నందిరాజుపాలెం సర్పంచ్ సాంబశివారెడ్డి, వైస్ ఎంపీపీ బూదాటి మరియదాసు, దండా సత్యనారాయణరెడ్డి, రుద్రపాటి హుస్సేన్ పాల్గొన్నారు.

నిస్వార్థంగా సేవలందించిన దేశభక్తుడు రాజశేఖరరెడ్డి

సత్తెనపల్లి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జ్ఞాపకాలను కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు గుర్తుంచుకుంటుందని, ఆయన ఒక మహోన్నతమైన నాయకుడని, ప్రజలకు నిస్వార్థంగా సేవలందించిన నిజమైన దేశభక్తుడని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి జ్ఞానరాజ్‌పాల్ అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దాసరి జ్ఞానరాజ్‌పాల్ మాట్లాడుతూ అద్భుతమైన ప్రతిభ, చైతన్యం, అంకితభావంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజశేఖరరెడ్డి సేవలందించారని కొనియాడారు. ఆయన కుమార్తె షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దినదినాభివృద్ధి చెంది పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందన్నారు. పీసీసీ కార్యదర్శి మాధంశెట్టి వేదాద్రి, నాయకులు షేక్ చాన్‌బాషా, మంగళపురి శంకరరావు, సిద్దిల మోహన్‌రావు, జెట్టి శేఖర్, కోట ఆనంద్, కోటపాటి సాంబశివరావు, జిల్లెల్ల పాల్‌రాజు, కొరబండి శేఖర్, సాతులూరి మరియదాస్, కూరపాటి హనుమంతరావు, మెకానిక్ శివ, మీసాల శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రేపటి నుంచి పశుగ్రాస వారోత్సవాలు

క్రోసూరు: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏటా పాడి రైతుల కొరకు నిర్వహించే పశుగ్రాస వారోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని పశు వైద్యులు డాక్టర్ సీహెచ్ మల్లయ్య సోమవారం తెలిపారు. పాడి రైతులకు కావాలసిన గడ్డి రకం, ప్రభుత్వం సబ్సిడీపై అందించే గడ్డి విత్తనాలు, వాటి ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. మంగళవారం మూగజీవాలకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

రాయితీపై కంది విత్తనాలు పంపిణీ



నకరికల్లు: రాయితీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.దేవదాసు సూచించారు. మండలంలోని చీమలమర్రి, చల్లగుండ్ల, గుండ్లపల్లి, చేజర్ల, కండ్లకుంట, రూపెనగుంట్ల, దేచవరం గ్రామాల్లోని రైతులకు రైతుసేవా కేంద్రాల ద్వారా కంది విత్తనాలు సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌ఆర్‌జీ–2 కంది విత్తనాలు 30 శాతం రాయితీపై పంపిణీ చేసినట్లు తెలిపారు. మార్కెట్‌లో కిలో కంది విత్తనాల ధర రూ.139.80 కాగా 30 శాతం రాయితీపై రూ.97.86కు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కన్నా ఫణీంద్ర, జెడ్పీటీసీ సభ్యుడు జె.హరీష్, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ఎం.రామచంద్రయ్య, మాజీ ఎంపీపీ సాగి కోటేశ్వరరావు, సర్పంచ్ బత్తుల ఉపేంద్ర, అత్తలూరి శ్రీను, జి.రామారావు, దావులూరి హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శులు ఎస్.శైలేంద్రకుమార్, కొమ్మవరపు అప్పారావు, వీఆర్వోలు రమణారెడ్డి, యువరాజు, వ్యవసాయ సహాయకులు జి.జగదీష్, కె.దిలీప్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

బాధితులకు ఆర్థిక సాయం



బాధిత మహిళకు ఆర్థికసాయం అందచేస్తున్న మాజీ ఎమ్మెల్యే నంబూరు

అమరావతి: మండల పరిధిలోని మల్లాది ఎస్‌సి కాలనీలో ఎన్నికల ఫలితాల వెలువడిన అనంతరం తెలుగుదేశం రౌడీల దాడిలో గాయపడిన మూడు కుటుంబాలకు సోమవారం ఆర్థిక సాయం అందించారు. వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందించిన ఆర్థిక సహాయాన్ని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు గుంటూరు కార్యాలయంలో పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ వెంపా జ్వాలాలక్ష్మీనరసింహారావు, నాయుడు రాంబాబు, గుబ్బా కృష్ణయ్య, వెంపా వాసు పాల్గొన్నారు.

వాకింగ్ ట్రాక్‌లో గడ్డిని తొలగించండి

సత్తెనపల్లి: పట్టణంలోని తారకరామ సాగర్ వాకింగ్ ట్రాక్‌లో పెరిగిన గడ్డిని తొలగించి, టాయిలెట్స్ నిర్మించాలని హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కంచర్ల బుల్లిబాబు కోరారు. హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీకి సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బుల్లిబాబు మాట్లాడుతూ పట్టణంలోని తారకరామ సాగర్ వాకింగ్ ట్రాక్ పట్టణానికి చాలా గర్వ కారణమని, ఎంతో మంది ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తారన్నారు. వావిలాల పార్కు నిర్మించి చాలా సంవత్సరాల అయినప్పటికీ టాయిలెట్స్ నిర్మించకపోవడం బాధాకరమన్నారు. కనీసం మహిళలకు అయినా నిర్మిస్తే బాగుంటుందన్నారు. ఈ విషయాలను త్వరగా పరిష్కరించగలరని ప్రజలు కోరుతున్నారని తెలిపారు.